# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 139 ప్రకాశం, బుధవారం 18- 02 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


# ఫేక్ రిపోర్టర్లు చాలా'మణి'...

- దౌర్జన్యమే దెయ్యంగా..ఆగడలకు అడుగులు..
- విజయవాడ కమిషనరేట్ ఇబ్రహీంపట్నం సీఐ ఏ.చంద్రశేఖర్ కు కంప్లైంట్ ఇచ్చిన క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్..
- పూర్తి ఎంక్వయిరీ చేసి చట్టరీత్యా చర్యలు చెప్పడతాం అని తెలిపిన సీఐ - చంద్రశేఖర్



**ఏపీ,విజయవాడ,ఫిబ్రవరి 17(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** ఇటీవలే కాలంలో నకిలీ ఐడి కార్డు లతో చలామణి అవుతున్న నకిలీ విలేఖరులు చాలా మంది తయారువుతున్నారు.ఇదే క్రమంలో కొందరు 'క్రైం కౌంటర్'దినపత్రిక ఐడి(నకిలీ) కార్డు లను సృష్టించి చలామణి అవుతున్నారు.క్రైం కౌంటర్ ఎం డి మరియు చీఫ్ ఎడిటర్ కే.వరప్రసాద్ ఆదేశానుసరంగా ఈ విషయాన్ని బ్యూరో చీఫ్ సల్మాన్ కాస్త లోతు గా పరిశీలించి దర్యాప్తు చెయ్యగా వరి వివరాలు ఫోన్ నంబర్లను కనుక్కున్నరు.అనంతరం వరి పేరు ఫోన్ నుంబర్ లను నకిలీ ఐడి కార్డు లతో జతపరిచి విజయవాడ కమిషనరేట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం సి ఐ ఏ.చంద్రశేఖర్ కు లిఖిత పూర్వకంగా కంప్లైంట్ ఇచ్చారు. దింతో సీఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇచ్చిన సమాచారం మేరకు విచారణ జరిపించి నకిలీ విలేఖరులు గా చలామణి అవుతున్న వరిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. కంప్లైంట్ ఇచ్చేందుకు క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ తో పాటు తోటి జర్నలిస్టులు ఏ.బాబు,టీ. శ్రీనివాస రావు, పి.నరేష్, మురళి తదితరులు పాల్గున్నారు.

# పశువులకు టీకాలను చేయించుకోవాలి..

## పశుసంవర్ధక శాఖ డిడి డాక్టర్ జి. శ్రీధరరావు






**వలేటివారిపాలెం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆర్థిక సహకారం తో లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం వలేటివారిపాలెంలో మంగళవారం జరిగిశేది. ఈకార్యక్రమమును ప్రాథమిక సహకార సంఘ అధ్యక్షులు గుత్తా మహేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సద్దస్సులో ముఖ్య అతిధిగా పాల్గొన పశు సంవర్ధక శాఖ కందుకూరు డివిజన్ ఉప సంచాలకులు డా జి. శ్రీధరరావు మాట్లాడుతూ సకాలములో దూడలకు, గేదలకు నులి పురుగుల మందులు, టీకాలను ముందస్తుగా వేసి పశు సంపదను కాపాడుకోవాలని తద్వారా పశు పోశకుల ఆదాయం పెరుగుతుందనీ తెలియజేసారు . కందుకూరు సహాయ సంచాలకులు డా జె చంద్ర మోహన్ మాట్లాడుతూ హరిత గోపాలం పథకం ద్వారా బహు వార్షిక పశు గ్రాసాలు ఉపాధి హామీ పథకం ద్వారా సాగుచేసుకోవచ్చు అని తెలియజేసారు.వలేటివారిపాలెం సహయ సంచాలకులు డా ఇ. చెన్నకేశవులు మాట్లాడుతూ లేగ దూడల సంరక్షణ దూడలకు జున్ను పాలు ప్రాముఖ్యత గురించి ఒక పాడి పశువులు ఇంటి లో ఉంటే ఒక ఎకరా తో సమానముగా ఆదాయం వస్తుందని తెలియజేసారు .మండల పశు వైద్యులు డా యస్ సుధాకర్ మాట్లాడుతూ పాలలో వెన్న శాతం పెరుగుటకు సూచనలు, సలహాలను తెలియజేసారు. ఈకార్యక్రమంలో చిన్న పవని పశు వైద్యులు డా బి. సుబ్రహ్మణ్యం, కోవూరు పశు వైద్యులు వై. శ్రీకాంత్, మాజీ సొసైటీ ప్రెసిడెంట్ వలేటి నరసింహం, మాజీ ఎంపీటీసీ సలహాదారులు వలేటి నరసింహం, డీలర్, కాకుమాని ఆంజినేయులు, నాయకులు వలేటి మధు ,అనంతరం దూడలు అందాల పోటీలలో గెలుపొందిన లేగ దూడల యజమానులకు బహుమతులతోపాటు మినరల్ బ్రిక్స్, నులి పురుగుల మందులు ,లివర్ టానిక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో శ్రీలత లైవ్ స్టాక్ అసిస్టెంట్, పశు సహాయకులు కిరణ్, తిరుణ్, రమేష్,అశోక్,చౌడయ్య వెంకటరావు, మౌనిక, లీల, మనోహర్, ప్రవీణ్ , వినోద్ చౌడయ్య, శరత్ పాల్గొన్నారు

# టీటీడీ లడ్డూను అపవిత్రం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి:




**క్రైం కౌంటర్ న్యూస్ :** తిరుమల, ఫిబ్రవరి17తిరుమల శ్రీవారి ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంపై శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుభుదేంద్ర తీర్థ శ్రీపాద స్పందించారు. తిరుమల లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి వినియోగంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా క్షమించరాని నేరం చేశారన్నారు. కల్తీ నెయ్యి సరఫరా చేసి మహా పాపానికి ఒడిగట్టిన వారిని చట్ట ప్రకారం శిక్షించాలంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు శ్రీ సుభుదేంద్ర తీర్థ శ్రీపాద లేఖ రాశారు . తీవ్ర ఆవేదనకు గురయ్యా..

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి సమర్పించే లడ్డూ ప్రసాదంలో గతంలో కల్తీ పదార్థాలు ఉపయోగించారని తెలిసి తీవ్ర ఆవేదనకు గురయ్యానని శ్రీ సుభుదేంద్ర స్వామి చెప్పుకొచ్చారు. కోట్లాదిమంది హిందువులు అత్యంత పవిత్రంగా భావించే ప్రసాదాన్ని అపవిత్రం చేయడం క్షమించరాని అపరాధమని హెచ్చరించారు. మహా నైవేద్యాన్ని అపవిత్రం చేయడం అత్యంత పాపభూయిష్టమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. సనాతన హిందూ ధర్మ పరిరక్షణ కేంద్రంగా ఉన్న మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతులుగా.. ఈ హేయమైన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు.

తీవ్రంగా పరిగణించాలి..

ధర్మో రక్షతి రక్షిత: అనే సూక్తిని గుర్తుచేస్తూ, ప్రభుత్వం దీన్ని తీవ్రంగా పరిగణించాలని శ్రీ సుభుదేంద్ర స్వామి డిమాండ్ చేశారు. నిష్పాక్షిక విచారణ జరిపి, కోట్లాది మంది హిందువుల మనోభావాలను కాపాడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శ్రీవారి లడ్డూలో కల్తీకి పాల్పడిన వారిపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సనాతన హిందూ ధర్మ విలువలను పరిరక్షించాలని ఏపీ ప్రభుత్వాన్ని శ్రీ సుభుదేంద్ర స్వామి కోరారు.

# వేడుకగా సిద్దేశ్వరుడి రథోత్సవం రథోత్సవ సేవలో భక్తులు

**క్రైం కౌంటర్ న్యూస్ :** కలకడ, ఫిబ్రవరి 17 కామాక్షి సమేత సిద్దేశ్వరుడి రథోత్సవం అద్యంతం వేడుకగా సాగింది. సత్యవతి నదీ తీరాన జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామి, అమ్మవార్లను రథంపై ఆశీనులను చేశారు. రథాన్ని భక్తులు ఆలయం చుట్టూ లాగారు. ఆలయం వద్ద అర్చకులు విజయసారథి, సుబ్రహ్మణ్యం, మహేశ్, సునీల్ మహానివేదన శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయం ఎదుట ప్రసాదం తయారు చేసి భక్తులకు పంపిణీ చేశారు. ఆలయంలో మూలవిరాట్టుకు త్రినేత్రధారణ చేసి ప్రత్యేక పూజలను చేశారు. తిరునాళ్లకు వచ్చిన వేలాది భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాల్లో పాల్గొన్నారు. ఆలయం సహా పరిసరాలు, తిరునాళ్ల జరిగే ప్రదేశాలు భక్తులతో కిక్కిరిసాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను రథంపై ఆశీనులను చేసి ఆలయం చుట్టూ భక్తులు రథాన్ని కలకడ వీధుల్లో లాగారు. దాతలు భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. మంగళవాయిద్యాలు, పిల్లన్నగ్రోవిలు, బాణాసంచా పేల్చుతూ ఊరేగింపు జరిగింది. కార్యక్రమంలో ధర్మకర్త త్రికూటం రవీంద్రశర్మ, ఆలయ కమిటీ సభ్యులు మద్దిపట్ల వెంకటరమణ నాయుడు, కోనేని రెడ్డెప్పనాయుడు, వేలాది ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులు పరిశుభ్రతను పాటించాలి



వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి, వివి పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఉన్నత పాఠశాల ను వైద్యాధికారి ఎస్. శివప్పమంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, హ్యాండ్ వాష్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు మాల్యాద్రి రెడ్డి, మల్లి కా ర్జున పి. శివరామయ్య కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె. పద్మావతి వై. కేతురా నులిపురుగుల నివారణ టాబ్లెట్స్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశాలు హై స్కూల్ హెడ్ మాస్టర్ కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మెళకువలను పాటిస్తే వ్యవసాయం లాభసాటి-ఏ ఓ కె.వి శేషారెడ్డి



వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి, మండలం లోని కలవల్ల రైతుసేవ కేంద్రం, అమ్మపాలెం గ్రామంలో పొలంపిలుస్తుంది కార్యక్రమశీ మంగళవారంజరిగింది. మండల వ్యవసాయ అధికారి కె వి శేషారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన రైతులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ గ్రామం లోని రైతులందరు రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా సాగు యాజమాన్య పద్ధతులలో మెళుకువలను తెలుసుకొని లాభసాటి వ్యవసాయం చేయాలనీ కోరారు. మండలం లోని రైతులు ప్రభుత్వ పథకాలు పొందాలంటే రైతు గుర్తింపు కార్డు కలిగి ఉండాలని తెలియజేసారు. వ్యవసాయ సిబ్బంది ద్వారా జరుగుతున్న అగ్రి స్టాక్ రైతు గుర్తింపు కార్డు నమోదును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది సాయి చరణ్, హరికృష్ణ రెడ్డి ,గ్రామ రైతులు పాల్గొన్నారు.





క్రైమ్ కౌంటర్ న్యూస్... మార్కాపురం జిల్లా....రాయవరం గ్రామంలోని...
మన వడ్డెర కుల బంధువు యువ నాయకుడు...తమ్మిశెట్టి శ్రీహరి
ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ రావటం వల్ల అనారోగ్యతో
ఇబ్బంది పడుతున్నాడు...
వైద్య ఖర్చులు నిమిత్తం
సొంత ఇల్లు కూడా అమ్మి వేసి వైద్యం చేయించుకొని
అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ అద్దె ఇంట్లో నివసిస్తున్నాడు....
స్థానిక వడ్డెర నాయకుల ఈ విషయాన్ని చైర్మన్ ,కి తెలియపరచగా
ఈరోజు ఆ కుటుంబాన్ని మన వడ్డెర బిడ్డ శ్రీహరిని పరామర్శించి.....
ఆ కుటుంబానికి.... కొంత ఆర్థిక సాయం చేసి
...చంద్రన్న చేయూత...స్థానిక శాసనసభ్యులతో మాట్లాడి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరిన ... మీ....
మల్లె ఈశ్వర్ వడ్డెర
చైర్మన్: వడ్డెర కార్పొరేషన్ ఏపీ....

## వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి! ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి. రమేష్



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్, మండలం పరిధిలో గల కొండముడుసుపాలెం మండల మోడల్ ప్రైమరీ స్కూల్ లో జాతీయ నులిపురుగుల దినోత్సవం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కందుకూరు ఇంచార్జ్ ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి .రమేష్ ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రెండుసార్లు ఈ కార్యక్రమం జరుగుతుంది . సంవత్సరం నుండి 19 సంవత్సరాల పిల్లలకు అందరికీ ఈ ఆల్బెండజోల్ 400



ఎం.జిమాత్రలను వేయాలని తెలిపారు. నులిపురుగులు శరీరంలో ఉన్నట్లయితే పోషకాహార లోపం , రక్తహీనత శారీరక మానసిక ఎదుగుదల లోపాలు ఉంటాయని తెలిపారు. . ముఖ్యంగా ప్రతి ఒక్కరూ భోజనానికి ముందు తర్వాత చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని శుభ్రమైన నీటిని తాగుతూ వ్యక్తిగత శుభ్రత పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచవరం మండల వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ రాకేష్ కుమార్ , హెల్త్ సూపర్వైజర్ యం. శ్రీనివాసరావు , సిహెచ్ ఓ షేక్ ఆదిల్, ఏఎన్ఎం ఎం విజయ్ కుమారి ఆశా కార్యకర్తలు ఉపాధ్యాయురాలు శ్రీవల్లి పాల్గొన్నారు.

## బాలిక పై అత్యాచారం పాల్పడిన వ్యక్తికి పదేళ్లు జైలు శిక్ష...



క్రైమ్ కౌంటర్ న్యూస్ ...ప్రకాశం జిల్లా....ఒంగోలు ఫోక్సో కోర్టు న్యాయాధికారి కె. శైలజ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడు నల్లగొర్ల శ్రీనివాసరావు(46)కు పదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.6 వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. బాపట్ల జిల్లా,కారంచేడు మండలానికి చెందిన ఏడేళ్ల బాలికపై 2020 సెప్టెంబరు 29న శ్రీనివాసరావు అత్యాచారానికి పాల్పడ్డాడు. కేసు విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో ఈ శిక్ష విధించారు. బాధితురాలికి ప్రభుత్వం నుంచి రూ. 5 లక్షల పరిహారం ప్రకటించారు.

## ట్రాక్టర్ బోల్తా , బాలుడు మృతి

### పాత అన్న సముద్రంలో విషాద ఘటన





క్రైమ్ కౌంటర్ న్యూస్... మార్కాపురం జిల్లా.... త్రిపురాంతకం మండలం, పాత అన్న సముద్రం గ్రామంమండలంలోని పాత అన్న సముద్రం గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పసుపులేటి వెంకట చంద్రశేఖర్ అనే బాలుడు ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం, ఈరోజు మధ్యాహ్నం సుమారు ఒంటిగంట సమయంలో వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాక్టర్ నడుపుతున్న సమయంలో అదుపుతప్పి సమీపంలోని కాలువలోకి బోల్తా పడింది. డ్రైవింగ్ సరిగా చేయలేకపోవడం వల్ల ట్రాక్టర్ ఒరిగిపోయి బాలుడు ట్రాక్టర్ కింద ఇరుక్కుపోయినట్లు తెలుస్తోంది. తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ప్రమాదం గమనించిన గ్రామస్తులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ట్రాక్టర్‌ను పైకి లేపి బాలుడిని బయటికి తీశారు. అయితే అప్పటికే అతను మృతిచెందినట్లు తెలిసింది. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాద వాతావరణం నెలకొంది. మృతుడి కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. వ్యవసాయ పనుల సమయంలో సరైన జాగ్రత్తలు పాటించాలని, అనుభవం లేని వారు వాహనాలు నడపరాదని అధికారులు సూచిస్తున్నారు....

## కాలబైరవస్వామికుపూజలు వేలాదిమంది భక్తులు రాక



ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి, సింగరాయకొండమండలంలోని బిట్రగుంటలో కొలువు తీరి ఉన్న శ్రీ కాల భైరవఆలయంలోమంగళవారం పూజలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు, హోంవాలను నిర్వహించారు. తమ మొక్కుబడులను చెల్లించి గుమ్మడికాయలనువెలిగించిభక్తిశ్రద్ధలను చాటుకున్నారు. ఒంగోలు ,నెల్లూరు తదితర జిల్లాలనుంచి వేలాదిమంది భక్తులు విశేషంగా తరలివచ్చారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడుపర్యవేక్షించారు. భక్తులకు వసతులను కల్పిస్తూ సేవకులను నియమించి అన్నదాన కార్యక్రమశీకు భక్తులు హాజరయ్యారు. జాతీయ రహదారీపైనే ఆటోలు, కార్లు, తదితర వాహనాలను నిలిపేశారు. సింగరాయకొండ సిఐ చావా హజరత్తయ్య ఆధ్వర్యంలో సిబ్బంది ఎలాంటి ఇబ్బందులను లేకుండా రాకపోకలు వెళ్లే విధముగా చర్యలను చేపట్టారు.

## జే ఇ ఇ మెయిన్స్ బి ఆర్ ఆక్స్ ఫోర్డ్ హవా




క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, జేఈఈ మెయిన్స్ (2026) సీజన్ బి1 ఫలితాలలో.. కందుకూరుబిఆర్ ఆక్స్ ఫోర్డ్ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. జిల్లాలోనే అత్యుత్తమ పర్సంటైల్స్ సాధించి గర్వకారణంగా నిలిచారని బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు తెలిపారు. మంగళవారం విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూఅత్యుత్తమ పర్సంటైల్స్ సాధించిన మా విద్యార్థులుబొల్లినేని కార్తీక్ నాయుడు జిల్లాలోనే అత్యుత్తమంగా..
టౌన్ లో మొదటి స్థానంలో (99.76)పర్సంటైల్ సాధించాడని తెలిపారు. అదే విధంగా..మానికొండ హర్షిత్ చౌదరి (98.96), ఆర్.యశస్వి కుమార్ (96.54), పి. లోకేష్ (94.52), ఎన్.వి అర్యేంద్ర (93.38), కె.శశికళ (92.88), ఆర్.నాగ సాయి (92.22), సిహెచ్చవ్యశ్రీ(91.94),వా. లిఖిత సాయి శ్రీ (91.69), జి రాజేశ్వరి(90.11), ఆర్. తరుణ్ (89.88), ఎస్ వాసవి (89.83)పర్సంటైల్స్ తో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. అంతేకాకుండా జేఈఈ అడ్వాన్స్డ్ 30 మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని, విద్యార్థులను,తల్లిదండ్రులను, అధ్యాపక సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు, ప్రిన్సిపాల్స్ అబ్బూరి వెంకటేశ్వర్లు,షాహుల్ హమీద్, ఇర్ఫాన్,వెంకటరావు,ఇంచార్జి వెంకారెడ్డి,తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# గుంతకల్లు ట్రాక్..గాజులపల్లి టన్నెల్ పూర్తి




క్రైమ్ కౌంటర్ న్యూస్... రైల్వే శాఖ చేపట్టిన గుంటూరు–గుంతకల్లు డబ్లింగ్ ప్రాజెక్టులో మరో కీలక అంకం పూర్తయింది.గాజులపల్లి–చెలుమ గ్రామాల మధ్య నిర్మిస్తున్న 320 మీటర్ల పొడవైన సొరంగ మార్గం (టన్నెల్) పనులు దిగ్విజయంగా పూర్తయ్యాయి. సోమవారం ఈ సొరంగం చివరి అడ్డంకిని తొలగించి విజయవంతంగా అనుసంధానం చేశారు. పనులు పూర్తి కావడంతో రైలు ప్రయాణం మరింత సులభతరం కానుంది.రవాణా వ్యవస్థను బలోపేతం చేసేదిశగా ఇది ఒక భారీ మైలురాయిగా నిలవనుంది.

## “కంభం లాడ్జీల పై పోలీసుల ఫోకస్”



క్రైమ్ కౌంటర్ న్యూస్ ....మార్కాపురం జిల్లా.. కంభంలో లాడ్జీల్లో తనిఖీలు నిర్వహించిన ఎస్సై శివ కృష్ణారెడ్డి గారీ ఆధ్వర్యంలో మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా లాడ్జీలను పరిశీలించారు. లాడ్జీలో బస చేసిన వారి వివరాలు, ఐడి కార్డులను సరిచూసి, రిజిస్టర్‌లో నమోదు చేయాలని యజమానులకు సూచించారు. అనుమానిత వ్యక్తులు ఎవరైనా లాడ్జీలకు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని హెచ్చరించారు. నిబంధనలు పాటించని వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై శివ కృష్ణారెడ్డి , స్పష్టం చేశారు.

## రాళ్ళపాడు సమస్యలను పరిష్కరించాలి! ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, లింగ సముద్రం మండలం లోని రాళ్లపాడు రిజర్వాయర్ సమస్యలు, భద్రతపై అసెంబ్లీలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం ప్రస్తావించారు. రాళ్లపాడు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలియజేశారు.

# నలదళపూర్ లోక్షేత్రదినోత్సవం





వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,27 వ పొగాకు బోర్డు పరిధిలోని నలదలపూరులో మంగళవారం సిరి - ఎఫ్ సి ఆర్–15 వంగడాల మధ్య ఉత్పత్తి, నాణ్యతలో పోలిక అనే అంశం మీద రైతులకు, సిబ్బందికి శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వేలం నిర్వహణ అధికారి బి.చంద్ర శేఖర్ మాట్లాడుతూ అడుగు ఆకులు వొదిలేసి పక్వానికి వచ్చిన వాటిని మాత్రమే రెలచాలి అని అన్నారు. ఆకు అల్లిక సమయం లో టార్పాలిన్ పట్టాలు విడిగా వాడాలి అన్నారు. గ్రేడింగ్ సమయంలో బుట్టలను అందుబాటులో ఉంచుకొని అన్యపదర్థాలను అందులో వేయాలని చెప్పారు. బారన్లో కురోమీటర్ఉపయోగించాలన్నారు. దీనివలన అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.

బ్యారెన్ లో క్యురింగ్ సమయంలో తీసుకోవలసిన మెలుకువలు, క్యూరింగ్, గ్రేడింగ్ అప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు,పొగాకులో అన్యాపదర్థాలు కలవకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి రైతులకు సవివరంగా వివరించారు.సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ రాజా గోపాల్ మాట్లాడుతు శాస్త్ర సాంకేతికత వైపు దృష్టి సాధించాలని సూచించారు. మరియు ప్రస్తుత పరిస్థితులతో పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలును సూచించారు. ఐ.టి.సి ప్రతినిదులు విజయ్ కుమార్ మాట్లాడుతూ సిరి ఎఫ్ సి ఆర్ –15 వంగడాల మధ్య పోలికలు గురించి క్లుప్తంగా వివరించారు ,జి.పి.ఐ ప్రతినిధి సుబ్బా నాయుడు మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్లో ఉన్న ఓడి దుడుకులను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పొగాకు బోర్డు సిబ్బందులు, రైతులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్తు వినియోగదారుల అవగాహన సదస్సు

గుడ్లూరు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,టౌన్ లోని తెట్టు రోడ్డులో ఫంక్షన్ హాల్ లో ఎన్. విక్టర్ ఇమ్మానుయేలు, చైర్ పర్సన్, సి జి ఆర్ ఎఫ్ విజయవాడ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల అదాలత్ అవగాహన సదస్సు గురువారం ఉదయం 10 గంటలకు జరుగుతుందనీ ఈ వీరయ్య తెలిపారు కందుకూరు డివిజన్లోని కందుకూరు టౌను,కందుకూరు రూరల్,పొన్నలూరు, కొండేపి, జరుగుమల్లి,సింగరాయకొండ, ఉలవపాడు,గుడ్లూరు, వలేటివారిపాలెం లింగసముద్రం మండలాల విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ నుండి మీకు ఉన్నటువంటి సమస్యలను చైర్పర్సన్ దృష్టికి తీసుకవెళ్లి మీ యొక్క సమస్యలను పరిష్కరించుకోగలరని ఆయన కోరారు.



ఒంగోలు క్రైశీకౌంటర్ ప్రతినిధి కొత్తపట్నం మండలంలోని ఈతముక్కల మండలం జంట గ్రామాల్లో జరుగుతున్న శివరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం రథోత్సవం పూజా కార్యక్రమాలు నిర్వహించారు.గ్రామ పురోహితులు జూటూరి కృష్ణమూర్తి ,ఆగము కర్త కొంపల్లి సాయి ప్రద్యుమ్న. రథోత్సవం పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలోవేల మంది భక్తులు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.దేవాలయ పూజారి పల్లెకొండ ప్రసాద్ పూజ కార్యక్రమాలకు అవసరమైన సామాగ్రిని ఏర్పాటు చేశారు దగ్గర ఉంది పూజా కార్యక్రమాలపనులు పర్యవేక్షించారు. ప్రతి ఏటా రథోత్సవం పూజా కార్యక్రమాలు ఘనంగా జరుగుతాయి సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు రథోత్సవం బయలుదేరే ముందుగా జరిగే ఈ పూజ కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో తిలకిస్తారు. దేవాలయ కమిటీ సభ్యులు గత మూడు రోజులుగా జరుగుతున్న శివరాత్రి కార్యక్రమాలను దగ్గరుండి నిర్వహిస్తున్నారు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా వారికిఅన్ని ఏర్పాట్లు చేశారు.



క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా ...గిద్దలూరు మండలం అక్కల రెడ్డి పల్లి గ్రామ సమీపం లో పేకాట ఆడుతున్న 6 మందిని అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుంచి 13,200 అమౌంట్ స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసిన గిద్దలూరు పోలీసులు...

# కలల ప్రాజెక్టులు కళ్లెదుటకు..




మెగా రైల్వే ప్రాజెక్టుల ధమాకా
త్వరలో ప్రధానితో వర్చువల్‌గా రాయనపాడు రైల్వేస్టేషన్ ప్రారంభోత్సవం
ఆర్వోబీలు, ఆర్‌యూబీలు, స్టేషన్ల రీ డెవలప్‌మెంట్ పనులకు శంకుస్థాపన
ఐదు భారీ ఆర్వోబీలు, మూడు ఆర్‌యూబీల పనులు త్వరలోనే..
రూ.10 కోట్లతో కొండపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధికి గ్రీన్‌సిగ్నల్
గుణదల, ఎర్రకట్ట మినీ ఫ్లైఓవర్లకు పచ్చజెండా
మార్చిలో విజయవాడ రైల్వేస్టేషన్ రీడెవలప్‌మెంట్ అడుగులు
రైల్వే డీఆర్‌ఎంతో ఎంపీ కేశినేని శివనాథ్ సమావేశం
అనంతరం కీలక ప్రాజెక్టుల వివరాలు వెల్లడి
రాయల్‌గా.. రాయనపాడు రైల్వేస్టేషన్

–ాయనపాడు రైల్వేస్టేషన్‌ను శాటిలైట్ స్టేషన్‌గా అభివృద్ధి చేసిన సంగతి తెలిసిందే. రూ.70 కోట్లతో ఆధునికీకరణ, ప్లాట్‌ఫాంల పెంపు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించారు. ఈ రైల్వేస్టేషన్‌కు ప్రస్తుతం 40 వరకు రైళ్లకు హాల్ట్ ఇచ్చారు. దీనిని ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. ఆర్వోబీలు, ఆర్‌యూబీలకు శంకుస్థాపన

ఇబ్రహీంపట్నం మండలంలోని ఈలప్రోలు గ్రామం, గుంటుపల్లి వ్యాగన్ వర్క్‌షాప్ దగ్గర లెవల్ క్రాసింగ్ (ఎల్‌సీ) గేట్ 147 సమీపంలో ఆర్వోబీకి ఆమోదం లభించింది. దీనికి టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయింది. పనులు ప్రారంభించటమే తరువాయి.

కొండపల్లి ఎస్టీ కాలనీలోని ఎల్‌సీ గేట్ 140 దగ్గర ఆర్‌యూబీకి గతంలో ప్రతిపాదించగా, దీనికి కూడా రైల్వే నుంచి అనుమతులు వచ్చాయి. టెండర్లకు వెళ్లనున్నారు.

రాయనపాడులోని ఎల్‌సీ గేట్ 148 దగ్గర రాయనపాడు ఆర్వోబీకి అనుమతి రావటంతో పాటు టెండర్ల దశలో ఉంది.

గుణదల బీ క్యాబిన్ దగ్గర వైజాగ్–చెన్నై రైల్వేలైన్‌పై ఎల్‌సీ గేట్–316 దగ్గర ఆర్వోబీకి అనుమతి రావటంతో పాటు టెండర్ల దశ కూడా పూర్తయింది.

న్యూ రాజరాజేశ్వరిపేట–పాతరాజరాజేశ్వరిపేట మధ్య ఎల్‌సీ నెంబర్ 1ఈ దగ్గర ఆర్‌యూబీ నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ లభించింది. డిజైన్లు కూడా ఫైనల్ అయ్యాయి. భూ సేకరణ ప్రక్రియ కూడా పూర్తయింది. త్వరలో టెండర్లు పిలవనున్నారు.

ంబేకాలనీ వాసుల కల కూడా నెరవేరనుంది. వాంబేకాలనీ–మధురానగర్ మధ్య కోల్‌కతా– చెన్నై రైల్వేలైన్ దగ్గర ఆర్‌యూబీ నిర్మాణానికి సంబంధించి కూడా అడ్డంకులు తొలగాయి. ఇక్కడ డ్రెయినేజీకి మార్చడానికి కార్పొరేషన్ అంగీకరించింది. ఆ పని పూర్తికాగానే, ఆర్‌యూబీ పనులు చేపడతామని రైల్వే తెలిపింది.

గొల్లపూడి వై జంక్షన్ నుంచి జక్కంపూడి వెళ్లే మార్గంలో విజయవాడ–న్యూఢిల్లీ రైల్వేలైన్‌పై నిర్మించతలపెట్టిన ఆర్వోబీకి కూడా మోక్షం కలిగింది. టెండర్ల దశ కూడా పూర్తయింది. త్వరలో పనులు ప్రారంభంకానున్నాయి.

గుణదల, ఎర్రకట్ట మినీ ఫ్లై ఓవర్లు

విజయవాడ–గుడివాడ రైల్వేలైన్‌పై గుణదల ఎల్‌సీ గేట్–8 వద్ద నిర్మించాల్సిన మినీ ఫ్లై ఓవర్‌కు ఇప్పటికే భూ సేకరణ పూర్తయింది. దీనికి రైల్వే నుంచి అనుమతి వచ్చింది. త్వరలోనే టెండర్లు పిలవనున్నారు. ప్రధానంగా ఎల్‌సీ గేట్ 6ఏ, 6బీ మధ్య రైల్వేయార్డు దగ్గర ఎర్రకట్ట బ్రిడ్జికి కూడా మోక్షం కలిగింది. ఇది శిథిలస్థితిలో ఉంది. ఎర్రకట్ట బ్రిడ్జి తొలగించి నూతనంగా మినీ ఫ్లై ఓవర్‌ను నిర్మించేందుకు వీలుగా బెంగళూరుకు చెందిన సంస్థతో డీపీఆర్‌ను రైల్వే తయారు చేయిస్తోంది.

కొండపల్లి రైల్వేస్టేషన్ ఆధునికీకరణ

కొండపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధికి రూ.10 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ప్లాట్‌ఫాంల విస్తరణ, రైల్వేస్టేషన్ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. ఈ రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేయాలని, ప్లాట్‌ఫాంలను పెంచాలన్న డిమాండ్ ఎప్పటినుంచో ఉంది. త్వరలోనే అభివృద్ధి పనులకు టెండర్లు పిలవనున్నారు.

విజయవాడ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ చకచకా


పీపీపీ విధానంలో బెజవాడ రైల్వేస్టేషన్ ఆధునికీకరించనున్న సంగతి తెలిసిందే. రూ.834 కోట్లతో రైల్వే ల్యాండ్ డెవ లప్‌మెంట్ అథారిటీ (ఆర్‌ఎల్‌డీఏ) టెండర్లు పిలిచింది. ప్రస్తుతం ప్రీబిడ్ మీటింగ్స్ జరుగుతున్నాయి. మార్చి 31 నాటికల్లా పూర్తవుతాయి. ఇవి పూర్తయితే ఔత్సాహిక సంస్థల నుంచి ఆసక్తి వ్యక్తీకరణ కోరుతారు.


# సినిమా



## వారణాసిలో నా పాత్ర అదే..

పాన్ ఇండియా మోస్ట్ అవైటెడ్ మూవీ వారణాసి. డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా నటిస్తున్న సినిమా కావడంతో ఇప్పటికే భారీ హైప్ నెలకొంది. ఈ మూవీ కోసం యావత్ సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పాన్ వరల్డ్ స్థాయిలో జక్కన్న తెరకెక్కిస్తున్న ఈ ప్రాజెక్టులో గ్లోబల్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా, మలయాళీ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఇదివరకు వీరి పాత్రలను రివీల్ చేస్తూ జక్కన్న షేర్ చేసిన పోస్టర్స్ మరింత ఆసక్తిని కలిగించాయి. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది వేసవిలో విడుదల చేయనున్నారు. ఈ క్రమంలోనే వారణాసి షూటింగ్ వేగంగా జరుగుతుంది. అయితే ఈ సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న విషయంపై ఎంతో క్యూరియాసిటి నెలకొంది. ఎప్పుడెప్పుడు అప్డేట్స్ రివీల్ చేస్తారా ? అని ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రంలో రుద్ర పాత్రలో మహేష్ బాబు.. మందాకిని పాత్రలో ప్రియాంక చోప్రా, కుంభ పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్నారు. ఇప్పటివరకు కేవలం మూడు పాత్రలను మాత్రమే జక్కన్న రివీల్ చేశారు. అలాగే మహేష్ బాబు పాత్రకు సంబంధించిన గ్లింప్స్ పంచుకున్నారు. అయితే ఈ సినిమాలో విలక్షణ నటుడు ప్రకాష్ రాజు సైతం ఓ పాత్రలో కనిపించనున్నారట. గతంలో ఓ సందర్భంలో ఈ విషయాన్ని లీక్ చేసిన ఆయన.. ఇప్పుడు తన పాత్ర గురించి చెప్పుకొచ్చారు. వారణాసి సినిమా అద్భుతమైన షెడ్యూల్ ముగిసిందని.. తనలో నటుడి ఆకలిని తీర్చిందని ప్రకాష్ రాజ్ అన్నారు. రాజమౌళి, మహేష్, పృథ్వీరాజ్, ప్రియాంకలతో కలిసి పనిచేయడం ఎంతో ఉత్తేజాన్ని ఇచ్చింది. తదుపరి షెడ్యూల్ కోసం వెయిట్ చేస్తున్నానని అన్నారు. ఇక ఇటీవల ఓ డిబేట్ లో పాల్గొన్న ఆయన.. తాను వారణాసి సినిమాలో మహా శివ భక్తుడి పాత్ర పోషిస్తున్నానని అన్నారు. అలాగే దృశ్యం 3లోనూ నటిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. దీంతో ఇప్పుడు ప్రకాష్ రాజ్ చేసిన కామెంట్స్ నెట్టింట వైరలవుతున్నాయి.





## ఈ ఆకులను చీప్‌గా చూడకండి..

ప్రకృతి ఎన్నో సహజసిద్ధమైన, వ్యాధి నిరోధక శక్తిని పెంచే ఔషధ మొక్కలను ప్రసాదించింది. వీటితో పలు అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చు.. అలాంటి ఔషధ మొక్కలలో వాము మొక్క ఒకటి.. వాము ఆకులలో ఎన్నో పోషకాలతో పాటు.. ఔషధ గుణాలు దాగున్నాయి. వాము ఆకులోని యాంటీ ఆక్సిడెంట్స్, పోషకాలు శరీరానికి ఎంతో మేలు చేయడంతోపాటు.. సీజనల్‌గా వచ్చే జలుబు, దగ్గు సమస్యలను నియంత్రిస్తాయి.. అందుకే దీనిని పవర్‌ఫుల్ హెర్బల్ ప్లాంట్ అంటారు..అయితే.. వాము ఆకులను పలు ప్రాంతాలలో పలు విధాలుగా పిలుస్తారు. స్థానికంగా "దగ్గాకు" లేదా "బజ్జీ ఆకు" అని కూడా పిలుస్తారు.. సంస్కృతంలో దీనిని కర్పూరవల్లి అని వ్యవహరిస్తారు. ఈ మొక్క అనేక ఔషధ, సుగంధ విలువలను కలిగి ఉంది. ఇది జీర్ణశక్తిని పెంపొందిస్తుంది. ఎసిడిటీ సమస్యలను నివారిస్తుంది.. గట్ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. వాము ఆకులో విటమిన్ ఎ, సి, సెలీనియం, జింక్ వంటి కీలకమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు శరీర జీవక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి.

వాము ఆకులను సంప్రదాయకంగా కడుపు నొప్పి, అజీర్ణం, నెలసరి సమస్యలు, అతిసారం, బరువు తగ్గడం, పంటి నొప్పి, చనుబాలు పట్టడం, జలుబు వంటి అనేక రకాల ఆరోగ్య సమస్యలకు ఇంటి చిట్కాగా ఉపయోగిస్తారు. ఈ ఆకులు పొత్తికడుపు కండరాలను సడలించి, అపానవాయువు, మలబద్ధకం వంటి లక్షణాలను నివారిస్తాయి.వామాకు బజ్జీలు..

వాము ఆకు కేవలం ఔషధ గుణాలను మాత్రమే కాకుండా, ఆహార పదార్థాలకు రుచిని అందించే సుగంధ మూలికగా కూడా ఉపయోగపడుతుంది. దీనిని బజ్జీలుగా, స్నాక్స్‌గా తీసుకోవచ్చు. సలాడ్లు, సూప్‌లలో చేర్చడం లేదా నేరుగా ఆకులను తినడం ద్వారా కూడా దీని ప్రయోజనాలను పొందవచ్చు. వాము ఆకు డికాక్షన్ లేదా హెర్బల్ టీ రూపంలో కూడా తీసుకోవచ్చు.. ఉదయాన్నే తాగితే మరిన్ని ప్రయోజనాలు లభిస్తాయని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు..

వాము ఆకు మొక్కలు సాధారణంగా రెండు రకాలుగా లభిస్తాయి: ఒకటి పెద్ద, ఆకుపచ్చని, మందపాటి ఆకులతో కూడిన రకం, మరొకటి అలంకరణ కోసం పెంచే వెరిగేటెడ్ రకం. ఈ రెండు రకాలూ ఔషధ ప్రయోజనాలకు ఉపయోగపడతాయి. వాము ఆకు వంటి సుగంధ మూలికలు దోమలను నిరోధించే (మస్కిటో రెపల్లెంట్) గుణాలను కూడా కలిగి ఉంటాయి. వీటి సువాసన దోమలను దూరంగా ఉంచడంలో సహాయపడుతుంది.

ఇటువంటి ఔషధ మొక్కలను పెంచి, వాటి ప్రయోజనాలను అవగాహన చేసుకోవడం ద్వారా మన ఆరోగ్యాన్ని సహజ సిద్ధంగా కాపాడుకోవచ్చు. ఈ వాము మొక్కలను కిచెన్ గార్డెన్లలో సులభంగా పెంచుకోవచ్చు. ఒక్కసారి మొక్క నాటితే చాలు.. అవి ఏపుగా పెరుగుతుంది..



## చేదుగా ఉందని ఛీ..ఛీ అంటున్నారా..?

కాకరకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ, బి విటమిన్లు వంటి పోషకాలు, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు ఉంటాయి. ఇంకా, కాకరకాయలో యాంటీఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. కాకరకాయ కాలేయంలో కొవ్వును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. కాకరకాయ తినడం వల్ల శరీరం విషాన్ని తొలగించడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి, ఆరోగ్యకరమైన జీర్ణక్రియను నిర్వహించడానికి సహాయపడుతుంది. అందువల్ల, క్రమం తప్పకుండా దాని రసం తాగడం వల్ల అనేక ప్రయోజనాలు లభిస్తాయి.

కాకరకాయ తినడం వల్ల శరీరంలోని విషపూరిత పదార్థాలు బయటకు వెళ్లిపోతాయి. కాకరకాయ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. గుండె సంబంధిత వ్యాధులు తగ్గుతాయి. దీనిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇవి కాలేయపు మంటను తగ్గిస్తాయి. కాలేయ ఆరోగ్యానికి చేదు కాకరకాయ ఉత్తమమైనది.

కాకరకాయ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో చాలా ప్రభావవంతంగా ఉంటుంది. కాకరకాయలో పాలీపెప్టైడ్-పి అనే ఇన్సులిన్ లాంటి సమ్మేళనం ఉంటుం. ఇది సహజంగా రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది. కాకరకాయను టైప్ 1, టైప్ 2 డయాబెటిస్ రోగులకు సహజ నివారణగా ఉపయోగిస్తారు. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో కాకరకాయ రసం తాగడం డయాబెటిక్ రోగులకు ప్రయోజనకరంగా ఉంటుంది.కాకరకాయ శరీరం నుండి విషాన్ని తొలగించడం ద్వారా రక్తాన్ని శుభ్రపరుస్తుంది. కాకరకాయలోని యాంటీఆక్సిడెంట్ మరియు యాంటీ బాక్టీరియల్ లక్షణాలు రక్తాన్ని శుద్ధి చేయడంలో సహాయపడతాయి, ఇది చర్మ పరిస్థితులను మెరుగుపరుస్తుంది మరియు రక్త సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇది మొటిమలు, మచ్చలు మరియు చర్మ అలెర్జీలు వంటి సమస్యలను క్రమంగా తొలగిస్తుంది.

కాకరకాయ లివర్ టానిక్ లా పనిచేస్తుంది. ఇది లివర్ ను డిటాక్సిఫై చేసి దాని పనితీరును మెరుగుపరుస్తుంది. కాకరకాయ లివర్ ఫ్యాట్ ను తగ్గించి లివర్ వ్యాధిని నివారిస్తుంది. కాకరకాయ జీర్ణక్రియకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీనిలోని అధిక ఫైబర్ కంటెంట్ మలబద్ధకం నుండి ఉపశమనం పొందటానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. కాకరకాయలోని ఫైబర్ ప్రేగులను శుభ్రపరుస్తుంది. క్రమం తప్పకుండా ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. ఇది గ్యాస్, అజీర్ణం, ఆమ్లత్వం వంటి సమస్యలను నివారిస్తుంది.

కాకరకాయ తినడం బరువు తగ్గడానికి ప్రయోజనకరంగా ఉంటుంది.

## కంగారూల కొంప ముంచిన వాన..

టీ20 ప్రపంచకప్ 2026లో ఆస్ట్రేలియాకు ఊహించని షాక్ తగిలింది. శ్రీలంక వేదికగా జరుగుతున్న ఈ మెగా టోర్నీలో మాజీ ఛాంపియన్ ఆస్ట్రేలియా గ్రూప్ దశలోనే ఇంటికి వెళ్లాల్సి వచ్చింది. పల్లెకెలెలో మంగళవారం (ఫిబ్రవరి 17) జింబాబ్వే, ఐర్లాండ్ మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా ఒక్క బంతి కూడా పడకుండానే రద్దయింది. దీంతో ఇరు జట్లకు చెరో పాయింట్ లభించగా, జింబాబ్వే మొత్తం 5 పాయింట్లతో గ్రూప్-బి నుంచి సూపర్-8కు అర్హత సాధించింది. ఫలితంగా ఆస్ట్రేలియా ఆశలు గల్లంతయ్యాయి.

ఈ టోర్నీలో ఆస్ట్రేలియా ప్రదర్శన అత్యంత పేలవంగా ఉంది. తొలి మ్యాచ్‌లో ఐర్లాండ్‌ను ఓడించినప్పటికీ, ఆ తర్వాత జరిగిన మ్యాచ్‌లలో జింబాబ్వే, శ్రీలంక చేతిలో ఘోర పరాజయాలను మూటగట్టుకుంది. ముఖ్యంగా జింబాబ్వే చేతిలో 23 పరుగుల తేడాతో ఓడిపోవడం ఆసీస్ కొంప ముంచింది. ఆ తర్వాత శ్రీలంకపై జరిగిన చావో రేవో పోరులో 8 వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. గాయాల కారణంగా పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్ వంటి స్టార్ బౌలర్లు దూరం కావడం, కెప్టెన్ మిచెల్ మార్ష్ గాయపడటం ఆ జట్టును తీవ్రంగా దెబ్బతీశాయి. 17 ఏళ్ల తర్వాత (2009 తర్వాత) ఆస్ట్రేలియా గ్రూప్ స్టేజ్‌లోనే నిష్క్రమించడం ఇదే మొదటిసారి.

మరోవైపు జింబాబ్వే ఈ టోర్నీలో అద్భుతాలు చేస్తోంది. పటిష్టమైన ఆస్ట్రేలియాను ఓడించి సంచలనం సృష్టించిన ఆ జట్టు, ఐర్లాండ్‌తో మ్యాచ్ రద్దు కావడంతో లభించిన పాయింట్‌తో సూపర్-8 బెర్తును ఖరారు చేసుకుంది. టీ20 ప్రపంచకప్ చరిత్రలో జింబాబ్వే టాప్-8 దశకు చేరుకోవడం ఇదే తొలిసారి. గ్రూప్-బి నుంచి శ్రీలంక, జింబాబ్వే జట్లు ముందుకు సాగగా, ఆస్ట్రేలియా, ఐర్లాండ్, ఒమన్ టోర్నీ నుంచి నిష్క్రమించాయి.

ఇక గ్రూప్-ఏ విషయానికొస్తే, పాకిస్థాన్ పరిస్థితి కూడా ఆందోళనకరంగానే ఉంది. బుధవారం (ఫిబ్రవరి 18) కొలంబో వేదికగా నమీబియాతో పాక్ తలపడనుంది. ఈ మ్యాచ్‌లో పాక్ గెలిస్తే లేదా వర్షం కారణంగా మ్యాచ్ రద్దయినా 5 పాయింట్లతో సూపర్-8కు చేరుకుంటుంది. ఒకవేళ నమీబియా చేతిలో పాక్ ఓడిపోతే, అప్పుడు 4 పాయింట్లతో ఉన్న అమెరికా మెరుగైన నెట్ రన్ రేట్ కారణంగా సూపర్-8కు వెళ్లే అవకాశం ఉంది. ప్రస్తుతం కొలంబోలో వర్షం కురిసే అవకాశాలు 50-60% ఉండటంతో, వరుణుడు పాక్‌ను ఆదుకుంటాడో లేక అమెరికాకు అదృష్టం పట్టిస్తాడో చూడాలి.



## ఐపీఎల్ కంటే ముందే టీ20 పండగ..

ప్రపంచవ్యాప్తంగా టీ20 లీగ్‌ల హవా కొనసాగుతోంది. ఐపీఎల్ సృష్టించిన ప్రభంజనంతో ప్రతి దేశం తమ సొంత లీగ్‌ను ప్రారంభించింది. అయితే ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో ఒక అద్భుతమైన మార్పు చోటుచేసుకోబోతోంది. ఐపీఎల్ తర్వాత అత్యంత ప్రజాదరణ పొందిన లీగ్‌గా పేరుగాంచిన ఆస్ట్రేలియాకు చెందిన బిగ్ బాష్ లీగ్ భారత్‌లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. ఇది వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా, క్రికెట్ ఆస్ట్రేలియా ఈ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. బిగ్ బాష్ లీగ్ తదుపరి సీజన్ ఆరంభ వేడుకలు, మొదటి మ్యాచ్‌ను భారత గడ్డపై నిర్వహించాలని ఆస్ట్రేలియా బోర్డు యోచిస్తోంది.ఆస్ట్రేలియన్ మీడియా కథనాల ప్రకారం.. బిగ్ బాష్ లీగ్ 2026-27 సీజన్ ప్రారంభ మ్యాచ్ ఆస్ట్రేలియాలో కాకుండా భారత్‌లో జరగనుంది. భారతీయ మార్కెట్‌ను ఆకట్టుకోవడంతో పాటు, ఇక్కడి అభిమానులకు తమ లీగ్‌ను మరింత దగ్గర చేయడమే లక్ష్యంగా క్రికెట్ ఆస్ట్రేలియా ఈ మాస్టర్ ప్లాన్ వేసింది. దీనికోసం క్రికెట్ ఆస్ట్రేలియాకు చెందిన ఇద్దరు ఉన్నతాధికారులు ఇప్పటికే భారత్‌లో పర్యటించారు. ఇక్కడి స్టేడియాల సౌకర్యాలు, లాజిస్టిక్స్ మరియు ఇతర సాంకేతిక అంశాలను వారు నిశితంగా పరిశీలించినట్లు సమాచారం. ఈ ప్రతిపాదన గనుక కార్యరూపం దాల్చితే, ఐపీఎల్ 2027 ప్రారంభానికి ముందే భారత క్రీడాభిమానులకు విదేశీ లీగ్ మజా రుచి చూసే అవకాశం దక్కుతుంది.

ఈ చారిత్రాత్మక మ్యాచ్‌కు వేదికగా చెన్నైలోని ఎం.ఏ.చిదంబరం స్టేడియం (చెపాక్) నిలిచే అవకాశం ఉందని ూజుచీ నివేదిక వెల్లడించింది. ప్రస్తుత ఛాంపియన్ పెర్త్ స్కార్చర్స్ తన మొదటి మ్యాచ్‌ను చెన్నైలో ఆడే ఛాన్స్ ఉంది. పెర్త్ టైమ్ జోన్ భారత కాలమానంతో దాదాపు దగ్గరగా ఉండటం దీనికి ప్రధాన కారణం. ఈ విషయంలో వెస్ట్రన్ ఆస్ట్రేలియా క్రికెట్ అసోసియేషన్ (ఔూజూ) అధికారులు కూడా ఎంతో ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే క్రికెట్ ఆస్ట్రేలియా ఇంకా తన ఎనిమిది క్లబ్‌లకు ఈ విషయంపై అధికారిక సమాచారం ఇవ్వలేదు. కేవలం ప్రాథమిక చర్చలు మరియు క్షేత్రస్థాయి పరిశీలనలు మాత్రమే జరుగుతున్నాయి.క్రికెట్ ఆస్ట్రేలియా ఇంత భారీ సాహసం చేయడానికి బలమైన కారణం ఉంది. బిగ్ బాష్ లీగ్‌లో ఉన్న 8 క్లబ్‌లలో కనీసం రెండింటిలో వాటాలను విక్రయించాలని బోర్డు భావిస్తోంది. ఇందుకోసం ఐపీఎల్ ఫ్రాంచైజీ యజమానులను ఆకర్షించడమే వారి ప్రధాన ఉద్దేశం. ఇప్పటికే ఇంగ్లాండ్‌కు చెందిన ద హండ్రెడ్ లీగ్‌లో ఐపీఎల్ యజమానులు పెట్టుబడులు పెట్టారు. అదే బాటలో బిగ్ బాష్ క్లబ్‌లను కూడా ఐపీఎల్ దిగ్గజాల చేతుల్లో పెట్టడం ద్వారా లీగ్ ఆర్థిక స్థితిని పెంచాలని ఆస్ట్రేలియా చూస్తోంది. ఒకవేళ ఇది జరిగితే, విదేశీ లీగ్ మ్యాచ్ భారత్‌లో జరగడం చరిత్రలో ఇదే మొదటిసారి అవుతుంది.




Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com